ప్రజాశక్తి

Vol. 2, no. 1

(Jan. 1, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 1

(Jan. 1, 1947)

Bejavāḍam, 1947

Record no. 683

Regd. No. 4486

1 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 1-1-47 బుధవారం [సంచిక 1

కాగితం బ్లాక్‌మార్కెట్

గుంటూరు, డిసెంబరు 30

పాములపాటి వెంకటకృష్ణయ్యగారు 'దేశాభిమాని' పత్రిక కోటా కాగితం దాచి విక్రయించిన 117 రీమ్స్ న్యూస్‌ప్రింటును చిన్న గుంటూరు పోలీసులు పట్టుకున్నారు.

చుండూరు వెంకటరెడ్డి అరెస్ట్

బెజవాడ, డిసెంబరు 31

నేటి ఉదయం సుమారు 8 గంటలకు చుండూరు వెంకటరెడ్డిగారి యిల్లు యస్. బి. సి. ఐ. డి. వారు సోదాచేయగా, కారుషెడ్డులో 34 బస్తాల వడ్లు ధాన్యం దొరికినందున, వెంకటరెడ్డిగారిని అరెస్టుచేశారు.

మలబారులో పోలీసు కాల్పులు; 4 గురి మరణం

బ్లాక్‌మార్కెట్‌కు ప్రోత్సాహం

మద్రాస్, డిసెంబరు 30

కన్ననూరుకు 30 మైళ్ళదూరాన గల ఒక పల్లెటూరి ప్రజలపై మలబారు స్పెషల్ పోలీసులు తుపాకులు కాల్చారనీ, తత్ఫలితంగా నలుగురు చనిపోయారనీ, చాలమంది గాయపడ్డారనీ, తెలుస్తూంది.

దొంగవర్తకులకు సాయంగా మలబారు పోలీసులు ప్రజలపై చేస్తున్న దురంతాలను గూర్చి లోగడ ప్రకటించాం. ఆవిషయమై మద్రాసు ప్రధానివద్దకు రైతునాయకుల రాయబారం వెళ్ళటంకూడా పాఠకులకు జ్ఞాపకం వుంటుంది.

మలబారు పోలీసులు వారంరోజుల క్రితమే కరివెల్లూరు ప్రజలపైకాల్చి ఇద్దరిని చంపారు.

'దేశాభిమాని' ధరావతు మింగినందుకు

ప్రభుత్వ చర్యపట్ల అసమ్మతి

మద్రాసు, డిసెంబరు 30

నిన్నరాత్రి దక్షిణభారత పత్రికా రచయితల ఫెడరేషను కార్యవర్గం సమావేశమై రాష్ట్రపత్రికా సలహాసంఘంతో సంప్రదించనైనా సంప్రదించకుండా మలబారు కమ్యూనిస్టు దినపత్రిక "దేశాభిమాని" నుండి ధరావతు లాగుకొని అదనంగా రు. 4000 లు ధరావతు అడిగిన మద్రాసు ప్రభుత్వచర్యను ఖండిస్తూ తీర్మానించారు.

భారతదేశాభివృద్ధిలో స్త్రీకికూడా భాగంవుంది

స్త్రీలహక్కుల ప్రణాళికఆమోదం

అకోలా, డిసెంబరు 30

అఖిలభారత మహిళాసంఘ మహాసభలో నేడు 'స్త్రీలహక్కుల ప్రణాళిక' ఆమోదించబడింది.

"పురుషునివలె స్త్రీ కూడా మనిషే. స్వతంత్ర భారతదేశాన్ని ఆరోగ్యవంతంగా, అభివృద్ధికరంగా, నీతివంతంగా చేయడంలో ఆమెకుకూడా భాగంవుంది" అనే మాటలతో ఈ ప్రణాళిక ప్రారంభమయింది. దీనిని నూతన భారత రాజ్యాంగ ప్రణాళికలో చేర్చాలని కోరుతూ తీర్మానించారు.

"బెంగాల్, బీహార్‌మున్నగుప్రాంతాలలో మనదేశవాసులు అమానుషంగా, సిగ్గుచేటైన విధంగా ప్రవర్తించటాన్ని" ఖండిస్తూ తీర్మానించారు.

మూడవ తరగతి రైలు ప్రయాణీకులకు అధిక సౌకర్యాలు కావాలి; విద్యావిహీనతను పోగొట్టాలి; ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలి; చిన్నబిడ్డలనుకూలిపనికి పెట్టకుండా నిషేధించాలి; ప్రసూతి సౌకర్యాలకై చట్టం; స్త్రీ రక్షణకై తగుచర్యలు తీసుకోవాలి - మొదలయిన వానిపై మహాసభలో తీర్మానాలు చేయబడినాయి.

గాంధీజీ సలహా వెల్లడించ వీలులేదట!

పత్రికా విలేఖరులతో నెహ్రూ సంభాషణ

కలకత్తా, డిసెంబరు 30

పండిట్ నెహ్రూ, ఆచార్య కృపలానీ, శంకర్రావుదేవ్ నిర్బంధగ్రూపింగును గూర్చిన బ్రిటిష్ ప్రకటనపై గాంధీజీతో చర్చలుజరిపి, నేడు యిక్కడికి తిరిగి వచ్చారు.

డాక్టర్ బి. సి. రాయిగారియింటివద్ద పండిట్ నెహ్రూ పత్రికావిలేఖరులతో ప్రసంగించారు. గాంధీజీ ఏమి సలహా యిచ్చారో తాను వెల్లడించ జాలననీ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యెదుట గాంధీజీతో జరిగిన చర్చలసారాంశంచెబుతాననీ, నెహ్రూ తెలియజేశారు. అఖిల భారత కాంగ్రెసుకమిటీ ఎట్టి నిర్ణయం చేస్తుందో తాను చెప్పలేనన్నారు.

రాజ్యాంగ నిర్మాణసభ తిరిగి ఎప్పుడు జరుగుతుందని కొందరు విలేఖరులడిగారు. దానికి జవాబుగా, నెహ్రూ, తన పనిని అది చేసికొంటుందన్నారు. అటంకాలు రావని తాను ఆశించుతున్నట్లు చెప్పారు.

నౌఖాలీలో నెహ్రూకు తగిలిన దెబ్బ విషయం కొందరడిగితే, అది స్వల్పమైన విషయమనీ, రాయి వినిరినది మీద కానేకాదనీ, జవాబు చెప్పారు.

నౌఖాలీలో శరణార్థులకు రక్షణ ఎలా ఉన్నాయని ఒక విలేఖరి అడిగితే నెహ్రూ ఉగ్రుడై యిలా అన్నారు: "దేశంలో రక్షణ ఏర్పాట్లు అంటూ, ఎవరూ లేకుండా మాట్లాడడం వింటున్నాను. ప్రజలు అవసరమైతే అగ్నిజ్వాలల్లో దుముకవలసి వస్తుంది. మానవుని జీవితానికి రక్షణ ఎక్కడా లేదు. నౌఖాలీ శరణార్థుల్ని యిండ్లకు వారు తిరిగి వెళ్ళవలసిందని చెప్పాను. క్రమంగా అక్కడి పరిస్థితులు శాంతించుతున్నాయి."

బ్రిటన్‌తో పోరాటం అవసరమే లేదట!

సర్దార్ పటేల్ వచనాలు



అహమ్మదాబాద్, డిసెంబరు 30

గుజరాతు కాంగ్రెసువర్కర్ల సమావేశములో సర్దార్ పటేల్ ఈ విధంగా ఉపన్యసించారు.

"బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాటం అవసరమనే అభిప్రాయాన్ని నేను ఒప్పుకోను. ఈ విషయంలో జయప్రకాశ్ అభిప్రాయాలతో నేనేకీభవించను. డిసెంబరు 6 నాటి బ్రిటిష్ ప్రకటన చాలమందిలో అసంతృప్తి కలిగించింది. జయప్రకాశ్ ఎన్నెన్నో ప్రకటనలు చేయటంకంటె పోరాటానికి దేశాన్ని తయారుచేయవలసిందని ఎ. ఐ. సి. సి. లో ఒక తీర్మానం పెడితే బాగుండేదనుకుంటాను

"మహాత్మాగాంధీ ఆదేశించిన ప్రకారం, జాతీయ విద్య, మత సమైక్యత, హరిజనోద్ధరణ, ఖద్దరు ప్రచారం సాగించితే, అదే పోరాటానికి తయారు చేయటం అవుతుంది.

బ్రిటిష్‌వాళ్ళు దేశంవదలిపోవాలని చూస్తున్నారట!

"మహాత్మాజీ సలహాప్రకారం బ్రిటిష్ వాళ్ళు దేశాన్ని వదిలిపోతామన్నారు. చర్చిల్లాంటివాళ్ళు కొద్దిమందితప్ప బ్రిటిష్‌వాళ్ళంతా తామీ దేశంలో వుంతకేమని గ్రహించారు. చర్చిలులాంటివాళ్ళే సంస్థానాధీశుల్నీ, అల్పసంఖ్యాకుల్నీ రెచ్చగొడుతున్నారు. వాళ్ళు చేస్తూన్న హెచ్చరికని శ్రోతలందరూ బ్రిటిష్

"గాంధీజీకన్న వట్టుదలగా మత సామరస్యాన్ని గురించి బోధించినవాళ్ళు ఎవరూ లేరు. కాని, ఆరెండుమతాలమధ్య నేడున్నంత శతృత్వం ఎప్పుడూలేదు అందుకే 77 వ ఏట ఆయన అంత కష్టపడుతున్నారు.

"గాంధీజీచెప్పిన నిర్మాణకార్యక్రమాన్ని ప్రజలు అవలంబించివుంటే మనం ఎప్పుడో స్వాతంత్ర్యం పొందివుండేవాళ్ళం. ఇప్పుడైనా స్వాతంత్ర్యం సంపాదించగలమని దంలో సందేహంలేదు. కాని గాంధీజీ స్వతంత్రం అని దేన్నంటారో దానినే మనం సంపాదిస్తామా అనేది సందేహం.

"స్వాతంత్ర్యాభిలాషలోనే నేనాటి మతావేశం పుట్టింది. ఒకరు హిందువుల ఆధిపత్యానికి భయపడుతున్నారు. రెండోవారు భారతదేశం చీలిపోతుందేమోనని భయపడుతున్నారు. గాంధీజీ సిద్ధాంతాలను పక్కంబెట్టిపోవటంవల్లనే ఈతికమకలన్నీ.

"మనం ఇంతపోరాడవలసింది మనలో ఉన్న బలహీనతలతో మాత్రమే. అవి తొలగించుకొనకపోతే మనమీదికి ఇంకొకరు వచ్చి పెత్తనం చేయవచ్చు.

మన కలహాలను బ్రిటిష్‌వారు తీర్చరు

"కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వంవున్నా, మతకలహాలమూలంగా మనం ముందుకు పోలేకున్నాం. మన కలహాలను బ్రిటిష్‌వాళ్ళు తీర్చరు. మనమే తీర్చుకోవాలి. మనరాజ్యాంగాన్ని మనమే తయారుచేసుకోవాలి. మనకున్న విభేదాలను మనమే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. అలా పరిష్కరించుకోగలం కూడా."

విద్యార్థి కాంగ్రెసులో అంతర్యుద్ధం

20 మందికి గాయాలు

న్యూఢిల్లీ: డిసెంబరు, 30

ఈ పేళ సాయంకాలం విద్యార్థి కాంగ్రెసు నుండి విడిపోయినవారు దివాన్ హాలులో మీటింగుకు ఏర్పాట్లు చేసుకుంటూండగా, 25 మంది రెండోగ్రూపుకు చెందిన విద్యార్థులు లాఠీలతోవచ్చి కొట్టారు. విద్యార్థి కాంగ్రెసు (విడిపోయిన) తాత్కాలికాధ్యక్షుడు రామకృష్ణ గుప్త తీవ్రంగా గాయపడి, ఆస్పత్రిలో వున్నారు. ఇద్దరు విద్యార్థినులకు, 18 గురు విద్యార్థులకు గాయాలు తగిలినాయి. ఒక విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు.

భారతదేశాన్ని స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించాలని రాజ్యాంగసభను కోరుతూ మహా

సూర్యాపేట విద్యార్థులపై తీవ్ర నిర్బంధ విధానం

(మా విలేఖరి)

సూర్యాపేట, డిసెంబరు 29

సూర్యాపేట విద్యార్థులు, హిందువులు - ముస్లింలు, నైజాం నిరంకుశ విద్యావిధానానికి వ్యతిరేకంగా తమ హక్కులకొరకై పోరాడారు. రాష్ట్ర విద్యార్థులందరికీ మార్గదర్శకులయారు. కరీంనగర్, వరంగల్లు, ఇతరజిల్లాలలోను విద్యార్థులపై జరిగే నిర్బంధవిధానానికి వ్యతిరేకంగా సమ్మెలు, ఊరేగింపులు చేశారు. అధికార్లు పోలీసులచే లాఠీచార్జీ చేయించారు. పలువురు విద్యార్థులను బడినుండి తొలగించారు. ఐనా, విద్యార్థుల ఉత్సాహాన్ని, చైతన్యాన్ని అణచలేకపోయ్యారు. ఇప్పుడు నల్లగొండజిల్లాలో మిలటరీ రాజ్యంలో ఒక భాగంగా సూర్యాపేట విద్యార్థుల ఉద్యమాన్ని అణచేటందుకు క్రూరనిర్బంధవిధానం అవలంబించబడుచున్నది. విద్యార్థులకు సూర్యాపేట ఒక నాజీ కాన్‌సెంట్రేషన్ క్యాంపుగా తయారైంది.

విద్యార్థులపై సి. ఐ. డి. లు

విద్యార్థులను కొట్టటం, తిట్టటం, వారికి రాజకీయాలు అవసరంలేదని ప్రచారంచేస్తూ పత్రికలుగాని, జనరల్ పుస్తకాలుగాని చదువకుండా చేయటం, ఏ చిన్న పొరపాటుకైనా విద్యార్థి పేరు తీసివేయటం, పరీక్షకు పంపకపోవటం, విద్యార్థులపై సి. ఐ. డీ. లను పెట్టడం సర్వసామాన్యంగా జరుగుతూంది. ముఖ్యంగా నిర్బంధ విధానానికి విద్యార్థి హాస్టలు, సభ్యులు ఎక్కువగా గురియగుచున్నారు. ఈ హాస్టలు విద్యార్థులే సూర్యా

పేటలో విద్యార్థులను హెడ్మాస్టరు పరీక్షలో తప్పించాడు. ముఖ్యంగా ఎనిమిది, తొమ్మిదోతరగతి విద్యార్థులను క్లాసుకు ఇద్దరు 3 గ్రురు తప్ప అందరూ తప్పించబడ్డారు. పరీక్షతప్పిన విద్యార్థులందరినీ ప్రతి విద్యార్థి నెలకు ఐదు రూపాయలిచ్చి ట్యూషన్ చదువమని నిర్బంధపెడుతున్నారు. క్లాసుల్లో పాఠాలు చెప్పేటప్పుడు ఎక్కువగా కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రమహాసభ వ్యతిరేక ప్రచారం సాగింపబడుచున్నది. ప్రత్యేకంగా ముగ్గురు నలుగురు తొత్తులైన ఉపాధ్యాయులు యీ పనికి నియమింపబడ్డారు.

ఈ నిర్బంధ విధాన ఫలితంగా విద్యార్థి హాస్టలు సంఖ్య 120 నుండి 30 వరకు తగ్గింది. పరీక్షలో ఎక్కడ తప్పిస్తారో అనే భయంతో విద్యార్థులు విధిలేక హాస్టలు వదిలిపెట్టారు. పోలీసు సబిన్‌స్పెక్టరు హాస్టలుపై నిఘా వుంచుతున్నారు.

కాని అధికార్ల ఈ ప్రయత్నాలన్నియు విద్యార్థుల చైతన్యాన్ని అణచలేకపోతున్నవి. తాత్కాలికంగా విద్యార్థులు కొన్ని షరతుల అంగీకరించినప్పటికిన్నీ, మొత్తంమీద విద్యార్థులు, ధైర్యంగా చైతన్యయుతంగా ఉన్నారు

నల్లగొండ విద్యార్థులపై వారంట్లు

నల్లగొండ పట్టణ విద్యార్థి హాస్టలుపై గూడ తాలూక్దారు కన్నుపడింది. వి. వెంకటరెడ్డి అనే విద్యార్థిని అరెస్టుచేయుటకు నల్లగొండ సబిన్‌స్పెక్టరు 12 మంది కానిస్టేబుళ్ళతో స్కూలుకు వెళ్ళాడు. కాని వారి ప్రయత్నం వృథా అయిపోయింది. ఇంకా ముగ్గురు విద్యార్థులను ఎ. రామిరెడ్డి, పాపిరెడ్డి, [illegible]రెడ్డి గార్లను అరెస్టు చేయాలని పోలీసులు తీవ్ర

నాయకులలో భేదాభిప్రాయాల్లేవు

శంకర్రావుదేవ్ ప్రకటన

శ్రీరాంపూర్, డిసెంబరు

శ్రీ శంకర్రావుదేవ్ గాంధీజీతో బ్రిటిష్ ప్రకటనను గురించి రెండురోజులు చర్చలు జరిపిన పిదపని, అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో యిలా చెప్పారు:

"మా చర్చలు సంతృప్తికరంగానే సాగాయి. మేము శ్రీరాంపూరుకు వచ్చింది నిర్ణయాలు తీసుకోడానికికాదు. అనేక విషయాలపై గాంధీజీ అభిప్రాయాలు మాకు ముందే తెలుసు కాని కొన్ని సమస్యలు చిక్కులు ఏర్పడ్డందువల్ల గాంధీజీని సంప్రదించడం అవసరమనుకున్నాం. గాంధీజీ ఆయనవద్దకు వెళ్ళిన యితర నాయకుల అభిప్రాయ భేదాలంటూ లేవు. నాయకులు ఏకాభిప్రాయంతో ఢిల్లీకితిరిగివెళుతున్నారు.

రాజ్యాంగ నిర్మాణసభను జనవరి 20 తేదీకి వాయిదా వేయడంవల్ల తగు సమయం అందుతో వాల్గొనే విషయమై ఆలోచించటానికి వ్యవధి ఉందని దేవ్‌గారు చెప్పారు. అలా పాల్గొంటుందని తాను ఆశిస్తున్నాను.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జనవరి 5 వ తేదీన జరుగుతుంది. డిసెంబరు 6 వ తేదీని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన ప్రధానంగా చర్చకు వస్తుంది అని ఆయన అన్నారు."

వరంగల్ అజాంజాహి మిల్లులో 163 మంది బర్తరఫ్

వరంగల్లు, డిసెంబరు

వరంగల్లు అజాంజాహి మిల్లులో రోజులనుండి సాగుచున్న కార్మికుల సమ్మె సన్న ముగిసింది. సమ్మె అయిన వెంటనే యజమానులు కార్మికులపై విరుచుకుపడ్డారు. 18 మైలర్లను స్పైండింగ్, 160 మందిని

ప్రజాశక్తి

1947 జనవరి 1 : బుధవారం

అంజలి

దినపత్రికను 1945 డిసెంబరు 3వ తేదీన ప్రారంభించాము. గత డిసెంబరుతో యేడాది గడచిపోయింది. 1946 సంవత్సరాంతంతో సంపుటంముగించుదామనే లక్ష్యంతో నిన్నటి తో మొదటిసంపుటంగానే ప్రకటించాము.

నేడు 1947 ఆరంభంతో రెండవ సంపుటాన్ని ప్రారంభించుతున్నాము. నూతన సంవత్సరారంభంతో మా పాఠక లోకానికి, ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు అర్పించుతున్నాము.

దినపత్రికను ప్రారంభించే సందర్భంలో "ప్రజాశక్తి" ప్రజల పత్రిక అనీ, రాను రాను తీర్చిదిద్ది సేవ చేయించుకోవలసిన బాధ్యత ప్రజలపైనే వుందనీ విన్నవించాము. అలాగే కష్టజీవులైన కార్మికులు, రైతులు, ప్రజాసేవకులు, దేశభక్తులు మాకు అనేక విధాల సహాయం చేశారు: సలహాలిచ్చారు. వారందరికి అంజలి అర్పించుతున్నాము.

"ప్రజాశక్తి" శాయశక్తులా ప్రజలకు సేవచేయడానికి ప్రయత్నించింది. రెక్కల కష్టం అమ్ముకు జీవించే కార్మికవర్గ కోర్కెలను సాధించడానికి జరిగిన పోరాటాలను బలపరచింది. మునిసిపల్ కార్మికుల, పొగాకు కార్మికుల, జ్యూట్ కార్మికుల సమ్మెల సందర్భంలో కార్మికుల దృక్పథాన్ని ప్రజలందరికి తెలియచేసింది. వారి న్యాయమైన కోర్కెలను బలపరచడం ప్రజల ధర్మమని రుజువుచేసింది. యజమానుల కుంటిసాకులను, అధికారుల పక్షపాతాన్ని, పోలీసుల దుండగాలను బట్టబయలు చేసింది. సుఖప్రదమైన జీవితానికి అవసరమైన జీతాలివ్వాలని ప్రచారంచేసి కష్టజీవుల అభిమానాన్ని "ప్రజాశక్తి" సంపాదించింది.

దున్ని, చమటోడ్చి, పండించి ప్రజలందరికి ఆహారం అందించే రైతాంగం కోర్కెలను "ప్రజాశక్తి" బలపరిచింది. వారిని తమ భూములనుండి తొలగించడానికి జమీందారులు - భూస్వాములు పన్నుతున్న కుట్రలను ఎదిరించింది. సాగుకు లాయకైన భూములను సాగుచేసే రైతులకు - వ్యవసాయ కూలీలకు యిచ్చి, నూతన ప్రాజెక్టులు నిర్మించి, అధికపంటలు పండించడానికి తోడ్పడి ఆహారకరువు తీర్చవలసిన అవసరాన్ని ప్రచారంచేసింది. జమీందారుల పక్షం వహించిన అధికారుల లంచగొండితనాన్ని, పోలీసుల దుండగాలను ఖండించింది. రైతులకు వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, ఋణములు వగైరాలను కంట్రోలుధరలకు ప్రభుత్వమే అందచేయాలని ఒత్తిడి చేసింది. ప్రభుత్వం అనుసరించిన ఋణముల కంట్రోలు పాలసీలోని అవకతవకలను ఖండించింది. రైతాంగం యొక్క అభిమానాన్ని పొందింది.

తిండి - బట్ట కరువు తీర్చడానికి, ప్రజలందరికి కంట్రోలు ధరలకు జీవితావసర వస్తువులను అందచేయడానికి బ్లాకుమార్కెటును అంతమొందించాలని "ప్రజాశక్తి" ఎలుగెత్తి చాటింది. దొంగవ్యాపారుల కుట్రలను బయటపెట్టింది.

ప్రస్తుత విద్యావిధానంలోని లోపాలను తొలగించాలని విద్యార్థులు సాగించుతున్న కృషికి "ప్రజాశక్తి" తోడ్పడింది. డిటెన్షన్ విధానాన్ని రద్దుచేయడానికి వారు సాగించిన పోరాటాన్ని బలపరచింది. విద్యార్థులలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి కృషిచేసింది.

భారత ప్రజలను చీల్చి మతకలహాలను రెచ్చగొట్టి తమ పెత్తనం సాగించడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేస్తున్న కుట్రలను బయటపెట్టడానికి "ప్రజాశక్తి" విరంతరం కృషిచేస్తూంది. హిందూ - ముస్లిం సమైక్యతాలను సాధించి మతసామరస్యాన్ని పెంపొందించడానికి, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోరే భారత ప్రజలందరి ఐకమత్యాన్ని నిర్మించడానికి "ప్రజాశక్తి" పాటుపడుతోంది.

నైజాం సంస్థాన నిరంకుశ ప్రభుత్వం క్రింద 90 లక్షల తెలంగాణాప్రజలు పడుతున్న బాధలను "ప్రజాశక్తి" బయటపెట్టి ప్రజానీకానికి తెలియచేసింది. నైజాం పోలీసులు, మిలిటరీ హింసాకాండను, దేశ్‌ముఖులు, భాగీర్దారుల దురంతాలను ఎదిరించుతూ తెలంగాణాప్రజలు జరిపే వీరోచిత పోరాటాలను "ప్రజాశక్తి" ప్రతిబింబించింది. 2 కోట్ల బ్రిటిషాంధ్రప్రజల దృష్టిని అటు ప్రసరింప చేయడానికి కృషిచేసింది. మూడుకోట్ల ఆంధ్రప్రజల ఐక్యతాభ్యుద్యమాన్ని నిర్మించడానికి, స్వతంత్ర భారతావనిలో విశాలాంధ్ర ప్రజారాజ్య స్థాపనకు పునాదులు వేయడానికి "ప్రజాశక్తి" ప్రయత్నించుతోంది.

ఈ ప్రజాసేవకు, కృషికి ఫలితంగా ప్రజలను పీడించే దొంగవ్యాపారుల, లంచగొండుల, జమీందారుల కోపానికి "ప్రజాశక్తి" గురియైంది. అనేక రిజిష్టరునోటీసులు వచ్చాయి. క్రిమినల్ కేసులు, 'పరువునష్టం' దావాలు వచ్చాయి. నైజాం సంస్థానంలో పత్రిక నిషేధించబడింది. ఈ విధంగా "ప్రజాశక్తి" ఒకవైపున ప్రజాద్రోహులకు కన్నెర్ర అయింది. రెండో వైపున ప్రజల మన్ననపొందింది. కష్టజీవుల ప్రేమను చూరగొంది.

పై విషయాలను చెప్పుకోడం, చేయవలసినంత చేశామని సంతృప్తిపడడానికి కాదు. మరింత ప్రజాసేవ చేయటానికి అనేక ఆటంకాలను "ప్రజాశక్తి" ఎదుర్కోవలసి వస్తూంది. ప్రభుత్వం 2 టన్నుల కోటా మాత్రమే యిచ్చింది. అందుచే 2 పేజీలే అచ్చువేయ గలుగుతున్నాము. ఈ కోటాతో దినపత్రిక 5000 వారపత్రిక 6000 మాత్రమే పాఠకలోకానికి అందజేయ గల్గుతున్నాము. ఆంధ్రదేశంలోఉన్న ప్రజాఉద్యమాలన్నీ అవసరాలనుబట్టి కనీసం 10 వేల కాపీలైనా కావాలి. ప్రజాఉద్యమాలను సరిగా పత్రికలో చిత్రించాలంటే 4 పేజీలు అచ్చువేయాలి. ప్రభుత్వం పేపరుకోటా హెచ్చించనందున ఆవిధంగా చేయలేకపోతున్నాము.

అందుచేత పై యిబ్బందులను తొలగించడానికి పాఠకలోకము, అభిమానులు, రైతాంగం, కార్మికులు వారూ వీరూ అననేల, ఆంధ్ర ప్రజలంతా సాయపడాలని కోరుతున్నాము. ప్రజల సాయంవల్లనే "ప్రజాశక్తి" దినపత్రిక అయింది. ప్రస్తుతం నెలకు సుమారు రూ 2500 లు. నష్టం వస్తూవున్నా, కష్టజీవులైన రైతులు, కార్మికులు, అభిమానులుచేసే సహాయం వల్లనే "ప్రజాశక్తి" నడుస్తూంది.

కోటా హెచ్చేవరకూ కష్టమైనా నైజాలో నాలుగు పేజీలు దినపత్రికను, 14 పేజీల వారపత్రికను అచ్చువేయడానికిప్రయత్నించుతాము. ఎక్కువ్ సైజు మెంట్లుకూడా ప్రకటించడానికి నిశ్చయించాము.

"ప్రజాశక్తి" పొందుతున్న నష్టాన్ని గుర్తుంచుకొని పాఠకలోకం, అభిమానులు విరివిగా ధనసహాయం చేయమని విజ్ఞాపన చేస్తున్నాము. పేపరు కోటాను హెచ్చించాలని ఆందోళనచేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాము. మీసలహాలు, సహాయం ఎల్లప్పుడూ "ప్రజాశక్తి"కి అవసరమని విన్నవించుతున్నాము.

సుప్రసిద్ధ మళయాళీ మహాకవి శ్రీ వల్లతోల్ సందేశం

"మా మలబారులో 'దేశాభిమాని' పత్రిక వలెనే ఆంధ్రలో మీ 'ప్రజాశక్తి' కూడా ప్రజాహితానికి తోడ్పడుతూందని విని అభినందిస్తున్నాను.

లోపలిదార్లను బయటపెట్టి, యథార్థ వార్తలను ప్రకటించి, హిందూ ముస్లిం ఐక్యతయే స్వాతంత్ర్యసాధనకు మార్గమని చాటి ప్రజాశక్తి ఆంధ్ర ప్రజానీకానికి యథార్థంగా తోడ్పడగలుగుతూంది. మీరు కలుగుతున్న ఆటంకాలను యెదుర్కొని విజయలక్ష్మిని చేపట్టగలరని విశ్వసిస్తూ 'ప్రజాశక్తి' జన్మదినోత్సవ సందర్భంలో నా శుభాశిస్సులను అందజేస్తున్నాను."

— వల్లతోల్, కొచ్చిన్

డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు

మీరు పంపిన జాబు చేరినది. ప్రజాస్వామికములైన ఈ దినములలో పత్రికల మూలముగానే దేశాభివృద్ధి కలుగవలసి యున్నది: అవినక్రమముగా బయలువెడలుటకు తగిన అవకాశములను ప్రభుత్వమువారు కల్పించకపోతే ఎట్లు? ముఖ్యంగా కాగితముల ననుమతి ఇవ్వకుంటే దేశవ్యవహారమంతా జాడ్యముగా నడుస్తూఉంటుంది. ఈ విధముగా అభిప్రాయముల నరికట్టి పత్రికలకు ప్రభుత్వమువారు కాగితములు మొదలయిన సౌకర్యములను కలిగింతురుగాక అని ఆశిస్తున్నాను.

— చిలుకూరి నారాయణరావు
(ఎం. ఏ. పి. హెచ్. డి.)
అనంతపురం.

'సత్య' గారు

'ప్రజాశక్తి' ఒక సంవత్సరంనుండి ఆంధ్రలోకానికిచేస్తున్న సేవకు నేను మిమ్ము అభినందిస్తున్నాను. ప్రజలందరిలో రాజకీయ చైతన్యము, తమ హక్కుల గుర్తింపు ఉన్నప్పుడు ప్రస్తుత ప్రపంచంలోని మోసాలు, అక్రమాలు కష్టాలు నశిస్తాయి. ప్రజలలో ఈ చైతన్యాన్ని కలిగించడానికి 'ప్రజాశక్తి' ఎంతైనా తోడ్పడుతూంది.

వైస్రాయిచేతిలో అధిక పూర్వపు తోలుబొమ్మల ప్రభుత్వం మీ కాగితపు కోటాను కోసేసింది. కాని ఇప్పుడు 'కాబినెట్'గా, ప్రజలకు బాధ్యులుగా పనిచేస్తున్నామనే నూతన కేంద్ర ప్రజా ప్రభుత్వం త్వరలోనే మీ కాగితపు కోటాను ఎక్కువచేసి తన 'ప్రజా' త్వాన్ని నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నాను. రాబోతున్న కాలంలో ఒక నూతన సంఘాన్ని సృష్టించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్రను నిర్వహిస్తుందని నమ్ముతున్నాను.

— 'సత్య' మద్రాసు

'కృషి' పత్రికా సంపాదకులు

"ప్రజాశక్తి జన్మదినోత్సవము చేసుకొనగల్గుచుండుట సంతోషము. బాలారిష్టము దాటి బయటపడి నూతనోత్సాహముతో రెండవ సంవత్సరములో ప్రవేశించుట ముదావహము. అభిప్రాయభేదములు, పార్టీ విభేదములున్నంతమాత్రమున 'ప్రజాశక్తి' నడచుచున్న శక్తియుతమైన ప్రభుత్వమునకు ప్రజాస్వామిక సూత్రములు, అహింసాలింపనవ, తెలియవలెనని విర్వివాదాంశము. పరిశ్రమలు, ఖనిజ సంపదలనుగూర్చివిపులంగాప్రాస్తూ ఆంధ్రులకితోధిక సేవ చేస్తూందనగలదని ఆశిస్తూ నాశుభాశిస్సుల నందజేయుచున్నాను.

కొనాల వేమనరెడ్డి.
సంపాదకుడు 'కృషి' బెజవాడ.

"బాల" సంపాదకులు


ప్రజాభ్యుదయానికి మీదినపత్రిక చేస్తున్న కృషికి మిమ్ము అభినందిస్తున్నాను. ప్రజాశక్తిని నిరత్యంతరంగా కొనసాగించడానికి మీరు చేస్తున్న కృషి సఫలతచెందాలని అభిలషిస్తున్నాను."

న్యాపతి రామవరావు.
"బాల" పత్రిక సంపాదకుడు, మద్రాసు

ఆశీస్సులు

మానముతోను, పల్లుపంటతోను, త్యాగముతోను వెలయుట యీ యత్నము యొక్క మొదటి లక్షణము.

'ప్రజాశక్తి' నిజామాంధ్రులందుకు ఉ... వం కల్పతరువై వెలసినది. ఈ పత్రిక హైదరాబాదుప్రభుత్వం తమ సంస్థానమున రాకుండ నిషేధించటమే ఈ పత్రిక యొక్క ప్రజ్ఞావిశేషములను ప్రకటించును. ఆ సంస్థాన ప్రజామండలిని గూడ ... తెలంగాణ యుద్యమము చాలవరకు 'ప్రజాశక్తి' ప్రధానమే. అయినను ఆ మండలి 'ప్రజాశక్తి' నిషేధమును ఖండించకుండ యుటీవల వారియాన్యేళ్యలు కొందరితోల హించిన 'ప్రజాశక్తి' యేకారణమనితి...



గోష్ఠి సంపాదకులు గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు

"ప్రజ"మన స్వస్తిలో మొదటిలక్ష్యము. "స్వస్తి ప్రజాభ్యః"

"శక్తి" యీ విశ్వమంతకును మూలకీలము శక్తి లేనిదే మనమొక్క క్షణమైనను నిలువజాలము, నడువజాలము, జీవించజాలము. కావున "ప్రజాశక్తి" యొక్క మహదాశయమని చెప్పక తప్పదు.

నేడే దైనికపత్రిక ద్వితీయవార్షికోత్సవము జరిపించుకొనుట ముదావహము.

'ప్రజాశక్తి' యీ స్వల్ప కాలమందు గావించిన ప్రజాసేవలెన్నియో కలవు. యీ పత్రిక మన కోటీశ్వరుల, పెద్దబికిలోకాక కర్షక, కార్మిక, రాజకీయవర్గముల అభి 'ప్రజాశక్తి' మొదటనుండియు 'కమ్యూనిస్టు' వర్గమునకు చెందిన పత్రిక. అందుచేత ఆ పార్టీ భావములు చిహ్నములు ప్రచారము యీ పత్రికలో ప్రకటితమగుట వింత కాదు. నేను ఆ పార్టీవాడను కాను. అందుచేత వానిలో కొన్ని నాకు రుచింపక పోవచ్చును. కాని 1919లో గాంధీమహాత్ముడు సుడివినటుల "ఐక్యతయే లక్ష్యముగా కలిగి భిన్నభిన్న పార్టీలుంపుటలో దోషముండదు. అట్టి పార్టీలు జాత్యభివృద్ధికి హేతువులు. కాని మనసు విసర్జించవలసిన దేమనగా మనలో ఒండొరుల ననుమానించుకొనుట ఒకరి సంకల్పముల నొకొండు శంకించుట."

"ప్రజాశక్తి" దినదినాభివృద్ధి గాంచి, చిరంజీవియై వెలయుగాత.



అభినందనలు

★


రాష్ట్ర వ్యవసాయ కూలీసంఘం

"నిత్య దారిద్ర్యంతో నానా బాధలు పడుతున్న వ్యవసాయకూలీల కష్టనిష్ఠూరాలను ప్రపంచానికి చాటుతూ అమూల్యసేవ చేస్తున్న "ప్రజాశక్తి"కి నూతన సంవత్సరారంభంలో మా విప్లవాభివందనాలు"

— గు. టూరు బాపనయ్య,
రాష్ట్ర వ్యవసాయకూలీసంఘం.

ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి

భారత స్వాతంత్ర్యం కోసం, కార్మిక కర్షకుల హక్కులకోసం, విశ్వ స్వాతంత్ర్య సమర సందేశం ఇస్తున్న 'ప్రజాశక్తి' ...



...నిరోధక శక్తితో ఆంధ్ర సాంస్కృతికాభ్యుదయానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాను.

చదలవాడ పిచ్చయ్య
కార్యదర్శి,
ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం.

ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు

ప్రజాశక్తి వెలువడి ఒక సంవత్సరమైనది, కాని కొద్దికాలంలోనే ఆంధ్రస్త్రీల అభ్యున్నతికి చైతన్యానికి తోడ్పడింది. స్వదేశ సంస్థానాలలోనైతేనేమి కార్మిక, కర్షక పోరాటాలలోనైతేనేమి స్త్రీల పాత్రను చక్కగా చిత్రించి మహిళా లోకంయొక్క ఆదరాభిమానాలను చూరగొన్నది. అభివృద్ధి నిరోధ...

...కుల దర్పాలను, పోలీసు దురంతాలను మిలిటరీ రాక్షస కృత్యాలను నిర్మొగమాటంగా బయటపెట్టి ప్రజాశక్తి అనే తనపేరును నిలుపుకొన్నది. ప్రజాశక్తికి అభివందనాలు.

కా॥ అచ్చమాంబ

నిజాం ఆంధ్ర మహాసభ కార్యదర్శి

నేటితో "ప్రజాశక్తి" జన్మించి ఒక సంవత్సరం పూర్తి అయింది. గత సంవత్సరం ప్రజాశక్తి ఆంధ్ర ప్రజలకు అపారమైన సేవ చేసిందనటంలో సందేహమేమాత్రంలేదు. ముఖ్యంగా ఆంధ్రలోని కష్టజీవులకు ఆశాజ్యోతిగా ప్రజ్వరిల్లింది. వెనుకబడి యున్న తెలంగాణా ఆంధ్రుల అభివృద్ధికై నడుముగట్టింది. నైజాం నిరంకుశ దర్పాలను, పైశాచిక కృత్యాలను నిర్భయంగా ప్రపంచానికి చాటింది నిషేధానికి గురియైనా లెక్కచేయక ముందుకు పోయింది. ఆంధ్రులెక్కడ ఉన్నా ఒకేజాతివారనే సిద్ధాంతాన్ని, తన త్యాగంతోను, కార్యాచరణతోను, నిరూపించి, ఇతర తెలుగు పత్రికలకు మార్గం జూపింది.

మొదటి జన్మదినమైన ఈ శుభ సందర్భమున "ప్రజాశక్తి"కి అభివందనాలర్పించుట నాపవిత్ర కర్తవ్యమని భావిస్తున్నాను. తెలంగాణా ఆంధ్రుల పక్షాన హృదయపూర్వకమైన కృతజ్ఞత నర్పించుచున్నాను. సేవా పూర్వకమైన ఉజ్వల భవిష్యత్తుని కోరుచున్నాను.

రావి నారాయణరెడ్డి
కార్యదర్శి, నిజాం ఆంధ్రమహాసభ

నిజాం ఆంధ్రసహాయకసంఘం

31–12–46 ఉదయం బెజవాడలో జరిగిన నిజాం ఆంధ్రసహాయకసంఘ సమావేశంలో యీ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

"ఆంధ్ర ప్రజానీకానికి, ముఖ్యంగా తెలంగాణా ఆంధ్రసోదరులకు అద్వితీయసేవ చేయుచున్న ప్రజాశక్తి దినపత్రికను రెండవ సంవత్సర ప్రారంభదినోత్సవం సందర్భంలో అభినందించుచున్నాము. నైజాం ప్రభుత్వం వారు "ప్రజాశక్తి"పై నిషేధాన్ని తొలగించవలసిందిగా కోరుతున్నాము."

సుప్రసిద్ధ కథా రచయిత కొడవటిగంటి కుటుంబరావుగారు

ప్రజాశక్తి దిన పత్రికను రోజూ చూస్తున్నాను ప్రజాహితానికి, భారత స్వాతంత్ర్యానికి ఒక నిర్దిష్ట, నిష్పక్ష విధానాన్ని ఈ పత్రిక ప్రచారం చేసినట్టుగా మరే తెలుగు పత్రికా చెయ్యటంలేదని నా విశ్వాసం.

కాగితం కొరత కారణంగా ఈ పత్రికకు తగిన వ్యాప్తి లేని పక్షంలో ఈ కొరతను ప్రభుత్వం వెంటనే తీర్చాలి. రాజకీయాలు వ్యాపారంగా పెట్టుకుని రెండేసి మూడేసి పత్రికలు నడిపేవారు దేశానికి చెయ్యలేని మహోపకారం 'ప్రజాశక్తి' సాధించగలదు.

ఈ పత్రిక చిరకాలం ప్రజాక్షేమంకోసం పాటుబడి విప్లవయుతంగా తెలుగుజాతిని ముందుకుతీసుకుపోగలుగుతుందని ఆశిస్తున్నా.

— కొడవటిగంటి కుటుంబరావు

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు

"ప్రజాశక్తి" కార్మికవర్గ పోరాటాలను యెప్పటికప్పుడు ప్రచారం చేయుచున్నది, సామ్రాజ్యవాదుల, పెట్టుబడిదారుల అక్రమాలనూ, దోపిడీ దర్పాలను నిర్మొహమాటంగా ఎదుర్కొంటూ వుంది. మన ఆంధ్రలో బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించి తద్వారా ప్రజారాజ్యాన్ని స్థాపించ కృషిచేస్తున్న "ప్రజాశక్తి"కి మా విప్లవాభినందనాలు

— సి. వి. కె. రావు
అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌యూనియన్ కౌన్సిల్.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు

ప్రజలశక్తి ప్రజాశక్తి. ఈ సత్యాన్ని 'ప్రజాశక్తి' అతిరాలా రుజువు చేసుకున్నది. గతసంవత్సరం ఉవ్వెత్తుగా లేచిన ప్రజా పోరాటాలను బలపరచింది. ఆ పోరాటాలకు సవ్యమైన మార్గాన్ని చూపెట్టగలిగింది.

వ్యావసాయిక దుస్థితిని తొలగించుకోవటానికి రైతులు, కూలీలు సామ్రాజ్యవాదులకు జమీందారులకు, దొంగవ్యాపారులకు వ్యతిరేకంగా ఈనాడెన్నో పోరాటాలు చేయవలసి వచ్చింది ఎక్కడ ఏ పోరాటం వచ్చినా రైతులను కూలీలను బలపరుస్తూవున్న పత్రిక ఒక్క ప్రజాశక్తి మాత్రమే. కరువు కాటకాలతో బాధపడుతున్నవారికి, అన్నవస్త్రాలకై అలమటించేవారికి అండగా నిలబడుతోంది ప్రజాశక్తి. అట్టి ప్రజాశక్తి సంపాదకులకు, కార్యనిర్వాహకులకు ఆంధ్ర రైతాంగం తరఫున నూతన సంవత్సరాభివందనలు అందజేస్తున్నాను

ముక్కామల నాగభూషణం
అధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

బుడమేటి ముంపు నివారణకై చంద్రగూడెం రిజర్వాయరు నిర్మించాలి

బుడమేటి రైతు మహాసభలో తీర్మానాలు

పెదలింగాల, డిసెంబరు 28

గుడివాడతాలూకా పెదలింగాలగ్రామంలో నిన్న బుడమేటి రైతు మహాసభ జరిగింది. కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షులు అమర్లపూడి సీతారామారావుగారు అధ్యక్షత వహించారు. బెజవాడ, గన్నవరం, గుడివాడ, కైకలూరు తాలూకాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కామ్రేడ్ రాజా రామమోహనరావు గేటుతో ఏర్పాటైన హాలులో ప్రతినిధులసభ జరిగింది. కన్వీనరు బొప్పన వెంకటేశ్వరరావుగారు ఆరంభంలో ఇలా మాట్లాడారు.

"1933 లో బుడమేటి వరదలవల్ల ఒక్క గుడివాడ తాలూకాలోనే 6 లక్షల రూపాయల పైగా నష్టమైంది. 1941 సంవత్సరము వరదలవల్ల ఒక్క గన్నవరం తాలూకాలో 1½ లక్షల రూపాయలు నష్టమైంది. యిదేవిధంగా ప్రతి సంవత్సరమూ బెజవాడ, కైకలూరు తాలూకాల్లో నష్టం జరుగుతున్నది. యీ విధంగా కొన్ని లక్షల రూపాయలు నష్టమవటమే కాకుండా సముద్రపు మధ్య దివ్వెలలాగా గ్రామములు తయారై నిల్చటానికి కూడా స్థలంలేక ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవలసి వస్తున్నది. పశువులు మనుష్యులుకూడా చచ్చిపోతున్నారు."

"ఈ బాధలు పోవాలంటే ఏరాజకీయపార్టీకి చెందినప్పటికీ బుడమేటి రైతాంగమంతా ఒక్కటై ఆందోళనచేసి బుడమేటి స్కీమును అమలు జరిపించుకోవాలి." అని విజ్ఞప్తిచేశారు.

వ్యాపారదృష్టితో ప్రభుత్వం చేస్తున్న కాలయాపన

తర్వాత కృష్ణాజిల్లా రైతుసంఘసహాయకార్యదర్శి రామినేని పిచ్చయ్యగారు ప్రభుత్వ స్కీములను వివరిస్తూ యిలా అన్నారు. 1941 సం॥ లో మైలవరం ఫిర్కా చంద్రగూడెం దగ్గర బుడమేరు రెండు పాయలకు రెండు రిజర్వాయర్లు కడితే ఆ ప్రాంతాలలోని 37 వేల ఎకరాల మెరకభూమి కొత్తగా సాగులోనికి రావడమేగాక బెజవాడ, గన్నవరం, గుడివాడ, కైకలూరు తాలూకాలకు ముంపుదెబ్బ లేకుండా చేయవచ్చునని ప్రభుత్వం ఒకస్కీము వేసింది. ఆ తర్వాత రెండు రిజర్వాయర్లు కడితే ఖర్చు ఎక్కువవుతుందనీ, వెల్లటూరు దగ్గర రిజర్వాయరు కడితే 23 వేల ఎకరాలమెట్ట సాగులోకి తేవచ్చుననీ, ఒకే రిజర్వాయరు అవటంవల్ల 2 కోట్ల రూపాయ లవుతాయనీ మరొక స్కీము తయారుచేశారు.

కాని యీస్కీమువల్ల పెట్టుబడికి తగిన ఆదాయంరాదని ఇంకా ఆలోచనచేశారు. అందుకని నందిగామదగ్గర రిజర్వాయరు కట్టాలని యిప్పుడు మరొకస్కీము తయారు చేస్తున్నారు. దీనివల్ల కొత్తగా 9616 ఎకరాలుమాత్రమే సాగులోకి వస్తుంది ... రైతులకు ముంపుబాధ తగ్గదు. కాని ... రెండురూపాయల వడ్డీ గిట్టుతుంది ... దృష్టితో నందిగామస్కీమునే ... అమలు జరపాలని చూస్తున్నది. ప్రభుత్వం వ్యాపారదృష్టితో చూడకుండా, ... రూపాయలవడ్డీగిట్టుతున్న యీ ... ఎక్కువ అదా రాకపోయినప్పటికీ ... సంవత్సరం కొన్నిలక్షల రూపాయల ... పడే రైతాంగాన్ని కాపాడుకునేందుకు ... గూడెం స్కీమునే అమలుజరపాలి ... చంద్రగూడెం స్కీమును అమలు ... దానికి రైతులు నిరంతరం ఆందోళన ... అన్నారు. తర్వాత అనుభవ ... అప్పమిల్లి సుందర రామయ్య ... వెంకటాద్రిగార్లుకూడ బుడమేటి ... రైతులకు కల్గుతున్న బాధలను ... మాట్లాడారు.

కుంటి సాకుల్ని కట్టిపెట్టి చంద్రగూడెం స్కీం నమలుపర...

అధ్యక్షులు సీతారామారావుగారు అన్నిటిని సమీక్షిస్తూ యిలా ... చారు "ప్రభుత్వం ఖర్చునూ, ఆదాయ లెక్కలుకట్టి చూస్తున్నదిగాని, ఏస్కీము ఎక్కువ సాగవుతుందో, రైతులకు ... కల్గుతుందో చూడటంలేదు. గొల్లపూడి ... బుడమేటిని కృష్ణానదిలోకి మళ్ళించేయ చూస్తే గుడివాడ మొదలు మూడుతాలూకాల రైతులకు లాభమున్నా మెరకరైతులు ... పడతారు."

"అందుచేత ఉభయులకూ ఉపయోగ... స్కీమును అమలుపర్చాలి. రామపాదసాగర ప్రాజెక్టు కడతారు; అప్పుడు బుడమేటిగా ... డిబదని ప్రభుత్వోద్యోగులు ఒక వాదన తెస్తున్నారు. బుడమేటికింద కొల్లేరు ముంపువలన ఎక్కువనష్టంవస్తున్నదని ... వలన ఉప్పుటేరు వెడల్పుచేస్తే ... ముంపు ఉండదనీ మరొక వాదన ...

"ఇవన్నీ బుడమేటి స్కీమును ... నెట్టటానికి వంకలుతప్ప వేరేమీ ... బుడమేటి ముంపు బాధను 60 సంవత్సరాలనుండి అనుభవిస్తున్న రైతాంగం ... లనూ, వంకలనూ కట్టిపెట్టమనాలి. ... గూడెం స్కీమును అమలు జర... దాంతోపాటు ఉప్పుటేరును వెడల్పు... లని ఆందోళన చేయాలి" అన్నారు.

తీర్మానాలు

"ప్రభుత్వం వ్యాపార దృష్టితో ... కుండా చంద్రగూడెందగ్గర బుడమేరు ... పాయలకు రెండు రిజర్వాయర్లు కట్టాలి ... ఏలూరు కాలువమంది ఉప్పుటేరు ... బుడమేటి వంకర్లను సరిచేసి, తిన్నగా ... లోతుగా త్రవ్వి, గట్లను ఎత్తుగాచూ ... పోయాలనీ కాంగ్రెసుమంత్రివర్గాన్ని కోరుతూ ... తీర్మానించారు.

జనవరి రెండవవారంలో ప్రధాని ప్రకాశం గారివద్దకు రాయబారం వెళ్ళటానికి ... వత్తాలైన రైతులతోనూ, రైతుసంఘ నాయకులతోనూ ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీకి బొప్పన వెంకటేశ్వరరావుగారు కన్వీనరుగా ఎన్నుకున్నారు.

ప్రతినిధుల సభానంతరం సభాధ్యక్షులు సీతారామారావుగారినీ, కన్వీనరు బొప్పన వెంకటేశ్వరరావుగారినీ 8 జతల ఎడ్లతో అలంకరించిన బండిపై ఊరేగింపు చేశారు. తర్వాత బహిరంగసభ జరిగింది.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు ముక్కామల నాగభూషణంగారు సభలో ఉపన్యసించారు.

నైజాం నిర్బంధాలు... నిరసన సభలు

గోపవరం, అవరాశ్వరపు, గు... చల్లపల్లి, మంచిపేట, బగ్గయ్యపేట, ... లమ్ము, రాఘవాపురం, పత్రగల్, ... యూనియన్ వర్కర్స్ వర్కింగ్ కమిటీ(... నగరం) మొదలగు ప్రదేశాలలో సభ...



...హకులు. ప్రెస్ కార్మికులు ★

ఒకవైపు లాలింపు మరొకవైపు బెదరింపు

వీట్-నామ్ పట్ల ఫ్రాన్సు వైఖరి

పారిస్, డిసెంబరు 30

[illegible]

వాయి. ఈ విషయంలో ఫ్రెంచి వలసదేశ మంత్రి మైఅరినిసూడా ఖండించాయి.

నందికి ఫ్రెంచిప్రధాని సూచనలు

వీట్‌నామ్ రేడియో రిపోర్టు

పారిస్, డిసెంబరు 30

వీట్-నామ్ అధ్యక్షునికి సంధిసూచనలు చేస్తూ ఫ్రెంచిప్రధాని బ్లుమ్ ఒకతంతి పంపా డని, వీట్-నామ్ రేడియో ప్రకటించింది. ఇదివరకటి ఫ్రాన్సు-వీట్‌నామ్ దేశాల ఒడం బడిక ప్రాతిపదికపైన, పరిస్థితులను చక్క బరచాలని బ్లుమ్ కోరాడు.

వీట్-నామ్ అధ్యక్షుడు యిలా జవా బిచ్చాడు. "యుద్ధవిరమణ జరగాలి. డిసెం బరు 17 వ ఉన్న స్థానాలకు ఫ్రెంచి సైన్యాలు వెళ్ళిపోవాలి."

ప్రస్తుత యుద్ధానికి బాధ్యత ఫ్రాన్సుదే నంటూ "ఫ్రెంచి సైన్యాల శ్రీలను విర్లి లను చిత్రవధచేసి యుద్ధాన్ని తెచ్చిపెట్టాయి" అని వీట్‌నామ్ అధ్యక్షుడు అన్నారు.

ఇండో-చైనానుండి ఫ్రెంచి హైకమిష నరును, ఫ్రెంచి సైన్యాధిపతిని, ఇటీవల వచ్చిన మరో సైన్యాధిపతి జనరల్ లెక్లెర్క్‌ను, ఉపసంహరించుకోవాలని, వీట్‌నామ్ రేడియో కోరింది.

[illegible]బ్బిన్ - చైనాపట్ల ఫ్రెంచి వైఖరి

[illegible]నామ్‌వర్గాల విమర్శ

[illegible]

ఇరాన్‌లో అమెరికా పెట్టుబడి

టెహరాన్, డిసెంబరు, 28

[illegible]

[illegible]బ్రిజ్‌లో దౌర్జన్యాలు ప్రత్యపరిహారం కావాలని

సోవియటు కోరిక

[illegible], డిసెంబరు 30

[illegible]

[illegible]జయప్రకాశ్ రాజీనామా పత్రం

[illegible]ంగ్ కమిటీలో చర్చిస్తారట

కలకత్తా, డిసెంబరు 30

[illegible]

బందరు, నాగాయిలంక బస్‌డ్రైవర్ల ఇబ్బందులు

ఈ రోడ్డు 30 మైళ్ళు వుంది. దీనిలో 15 మైళ్ళు ఎడ్లబండ్లు నడవటానికికూడా కష్టంగా వుంది. ఈ రోడ్డుమీద బస్సులను నడపటం డ్రైవర్లకు చాలా ఇబ్బందిగా వుంది. వర్షా కాలం బస్సులు అడవిగడ్డలో నేలగిపోతాయి. అక్కడైనా బస్సులకు స్థాంకులుగాని, మంచి నీళ్ళ దిఆర్యంగాని లేదు. కొందరు డ్రైవర్లకు బస్సులే నివాసస్థలాలు.

డ్రైవర్ల యీ బాధలన్నీ తెలిసికూడా 'మాకు ప్రంటునీటు ఇవ్వాలి. మేము వచ్చే వరకు బస్సు ఆపాలి' అని అధికారం చలా యించే ప్రభుత్వోద్యోగులు ఈ రోడ్డు విష యంలో ఏమీ శ్రద్ధవహించటంలేదు.

పై అధికారులపై ఒత్తిడి తెచ్చి రోడ్డుబాగు చేయించడం చాతకాని బస్సు యజమానులు ఓవర్‌లోడు చేసి, టిక్కెట్లు ఎక్కువధరల కమ్మి, సమయంకాని సమయాల్లో త్రిప్పులు చేసి, బేటాలు ఇవ్వక వారి లాభాలను వారు సంపాదిస్తున్నారు.

అందరి క్షేమాన్ని దృష్టిలో వుంచుకొని జిల్లాబోర్డువారు, యజమానులు రోడ్డును మర మ్మతు చేయించాలి. అందుకొరకు ప్రజలు ఆందోళన చేయాలని గూడూరు బాలకోటయ్య దూశల రాఘవయ్యగార్లు వ్రాస్తున్నారు.

నోటీసు లేకుండానే బస్సు వర్కర్ల బర్తరఫ్

బందరు, డిసెంబరు 28

దివేషనల్ మోటారుట్రాన్స్‌పోర్టుకంపెనీ లిమిటెడ్ బందరువారు పని చేయుచున్న డ్రయివర్ల కండక్టర్లలలో చాలామందిని అక్రమంగా ఎట్టి నోటీసు యివ్వకుండా పనిలోనుండి తొలగించారు. వారిదరవున [illegible] వర్కర్లకు దేమేజీలకు నోటీసులు యివ్వగా స్వీకరించక తిరస్కరించారు అందుమీద ఇద్దరు దావాలు దాఖలు చేసి యున్నారు. మిగతావారుకూడా దావాలు వేయుచున్నారు. [illegible] కంపెనీవారు [illegible] దిన్నలిస్తున్నారు.

స్పెయిన్‌లో బ్రిటన్, అమెరికాల పెట్టుబడి

మాస్కో రేడియో విమర్శ

లండన్, డిసెంబరు 28

"స్పెయిన్‌లో కనీ విని యెరుగని ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. స్పెయిన్‌లో విదేశాలు పెట్టుబడి పెట్టి విపరీత లాభాలు గుంజు తున్నాయి." అంటూ ఇవాళ మాస్కోరేడియో విమర్శించింది.

"బ్రిటిష్ పెట్టుబడిదారులు రాగి, ఇనుము మొదలైన అనేక పరిశ్రమలలో లాభాలు గడి స్తున్నారు. ఈ పరిశ్రమలన్నీ నామకః స్పెయిన్ పేరిట వున్నాయి. కాని, వాటాలు విదేశీయులవి.

"కాటలోనియా రాష్ట్రంలోని బట్టల మిల్లు లలో చాలభాగం, నూనె, టెలిఫోన్, విమాన రవాణాయలు. నౌకా నిర్మాణం, విద్యుచ్ఛక్తి, రసాయన పరిశ్రమలు - ఇవన్నీ అమెరికా కంపెనీల స్వాధీనంలో వున్నాయి.

"స్పానిష్ పట్టణాలలోను, పల్లెలలోను కార్మికులు తిండిలేక మాడవలసి వస్తోంది.

"ఫెలాంగిస్టు (ఫాసిస్టు) పరిపాలక వర్గమూ, పెట్టుబడిదారీ ముఠాలు, ప్రజలను దోచి విరివిగా నల్ల కూడబెట్టుకుంటున్నారు.

"ఫ్రాంకో పరిపాలన ఈ క్రింది అంశా లపై ఆధారపడి వుంది. (1) హింసా, దౌర్జ న్యం (2) విదేశాలలో సామ్రాజ్యవాదుల, అభివృద్ధినిరోధకుల అండ.

"ఇటీవల స్పెయిన్‌నుండి రాయబారులను తమ తమదేశాలకు పిలిపించివేయాలని మిత్ర రాజ్యసమితి చేసిన తీర్మానం కొంత మిత వాదంగావున్నది. అయినా, స్పానిష్ ప్రజలు ఫాసిస్టుల సంకెళ్ళను తెగద్రెంచుకోడానికి కొంతవరకు ఈతీర్మానం సాయపడుతుంది."

గిరాల్ ప్రభుత్వం రాజీనామా ఈయదు

మిత్రప్రచార ఖండన

లండన్, డిసెంబరు 30

సినార్ గిరాల్‌నాయకత్వాన ఉన్న ప్రవాస స్పానిష్ రిపబ్లికన్ ప్రభుత్వం త్వరలో రద్దయిపోతుందనీ, ఫ్రాంకో ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ఇది అసమర్థమైనదనీ ప్రవాసిత స్పానిష్‌యోధులు అనుకుంటున్నా రంటూ, రాయిటర్ విలేఖరి పారిస్‌నుండి మొన్న ఒకవార్త ప్రచారంచేశాడు.

ప్రధాని డాక్టర్‌గిరాల్, ఉపప్రధాని ధార్పియా, కమ్యూనిస్టుమంత్రి సాంగిగో కార్రిల్లో మాత్రం దీనిని వ్యతిరేకించుతున్నట్లు కూడ ఇతడు తెలియజేశాడు.

లండన్‌లోఉన్న ప్రవాస రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధులు ఈవార్త అబద్ధమని లండిచారు వారివిధంగా తెలియజేశారు

"గతశుక్రవారం ఫ్రాన్సులో జరిగిన స్పానిష్ రిపబ్లికన్ ప్రభుత్వసమావేశం, గిరాల్‌ప్రభు త్వాన్ని రద్దుచేయడాన్ని గురించి చర్చించిం దనడం శుద్ధఅబద్ధం. ప్రవాసిత ప్రభుత్వం లోని అన్నిపక్షాలు ఈ అబద్ధప్రచారాన్ని తీవ్రంగా గర్హించుతున్నాయి. గిరాల్‌ప్రభు త్వాన్ని పూర్తిగా ఈ పక్షాలన్నీ బలపరుస్తు న్నాయి. మిత్రరాజ్యసమితికి గిరాల్‌రాయ బారంవల్ల కల్గిన ఫలితాలను చర్చించడానికే పారిస్‌సమావేశం జరిగింది.

"మిత్రరాజ్యసమితి ఇటీవలచేసిన తీర్మా నాన్ని (స్పెయిన్ రాయబారులను పంపించి వేయడం) బాగా ఉపయోగించుకొనేవిషయమై జనవరిలో చర్చలు జరుగుతాయి."

చైనాలో అమెరికా సేనల అఘాయిత్యాలు

అసమ్మతి ప్రదర్శనాల పరంపర

టెంట్సిన్, డిసెంబరు 30

పీపింగ్‌లో, ఒక చైనా యువతిని మాన భంగం చేసిన అమెరికా నావికులపట్ల అస మ్మతిగా పీపింగ్‌లోని యూనివర్సిటీవిద్యార్థు లంతా ఒకరోజుఅసమ్మతిసమ్మె చేస్తున్నారు.

చైనానుండి అమెరికా నావికులందరూ వెళ్ళిపోవాలని, విద్యార్థులూ పత్రికలూ కోరు తున్నారు. కాని ప్రభుత్వవర్గాలు ఈఆందోళ నను చల్లపరచాలని ప్రయత్నించుతున్నారు. అమెరికా సైనికుల దౌర్జన్యాలను వివరంగా షాంగై పత్రిక ఒకటి ప్రకటించింది పీపిం గులో నేగాక, టెంట్‌సిన్ షాంగైలలో కూడ వివిధ చైనా సంస్థలు అసమ్మతి ప్రదర్శనాలు జరుపుతున్నాయని ఈ పత్రిక వ్రాసింది.

వేరే రాజ్యాంగసభ నిర్మించుకుంటాం

లీగ్‌నాయకుని బెదరింపు

హైదరాబాద్; డిసెంబరు 30

"భారత రాజ్యాంగ నిర్మాణసభలో ముస్లిం లీగు పాల్గొనే విషయమై రాజీ కుదరకపోతే, పాకిస్తాన్ ప్రాంతాలకు ముస్లింలీగ్ వేరే రాజ్యాంగ నిర్మాణసభ నేర్పరచి, మరొక రాజ్యాంగచట్టం తయారు చేస్తుంది."

అని ఇక్కడి పత్రికా విలేఖరులసభలో సరిహద్దు లీగ్ నాయకుడు అబ్దుల్ ఖయూం ఖాన్ తెలియజేశాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"ఈ ప్రధాన సమస్యపై రాజీపంథా అవ లంబించడం కాంగ్రెసుకే లాభదాయకం. ముస్లింలీగు సంప్రతింపుల ప్రారంభంనుంచి నేటివరకూ కాంగ్రెసుకంటె ఉదారభావంతో మెలగింది. సర్వాధికారాలుగల పాకిస్తాన్ రాజ్యాంగం కావాలని కోరకుండా, కొద్ది అధి కారాలే ఉన్న కేంద్ర ప్రభుత్వంలో పాల్గొనా లని రాజీకోసం తీర్మానించింది. కాని, కాం గ్రెసు సంకుచిత బుద్ధితో గ్రూపింగుకు సంబంధించిన బ్రిటిష్‌ప్రణాళిక నిబంధనలకు తన యిష్టంవచ్చిన వ్యాఖ్యానాలు చేస్తూంది."

సరిహద్దు రాష్ట్రంలో కొత్త ఎన్నికలు జరి గితే, ముస్లింలీగుకే మెజారిటీ వస్తుందని ఖయూం ఖాన్ తెలియజేశాడు.

సంస్థానాల విషయం చెబుతూ, లీగ్ సంస్థానాధీశుల పక్షంగాని, ప్రజల పక్షంగాని వహించకుండా, తటస్థవిధానం అవలంబిస్తుం దన్నాడు:

సంస్థాన ప్రజలకు అపకారం చేయం

తాత్కాలిక ప్రభుత్వ సభ్యుని హామీ

తిరువేంద్రం, డిసెంబరు 30

భారత తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక శాఖ సభ్యుడైన జగజీవన్‌రాం, తిరువా న్కూరు స్టేటు కాంగ్రెసు యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, రాజ్యాంగ నిర్మాణ సభలో సంస్థా నాల ప్రాతినిధ్యం విషయమై ఆలోచించు టకొక సంప్రతింపుల సంఘం నియమింపబడిందనీ, అది సంస్థాన ప్రజల

హక్కులకు భంగంకలుగకుండా జాగ్రత్తలు తీసుకోగలదనీ, తెలియజేశాడు. నెహ్రూ, పటేల్, ఆజాద్, పట్టాభి వంటి నాయకులు అందులో సభ్యులుగా ఉన్నారన్నాడు.

సంస్థానాలలో బాధ్యతాయుతపరిపాలనను గురించి కానేమీ చెప్పలేనన్నాడు. అవి [illegible]

[illegible]

[illegible]

[illegible]

Edited, Printed & Published by Katragadda Rajagopalrao at the Prajasakti Press, Mogbalrajapuram, Bezwada. Consulting Editor : Chandrasekhar Rao.

END OF ISSUE